సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 60 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 19.06.2025 |
|---|---|---|---|---|

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

- ఉత్సాహంగా కొనసాగుతున్న యోగా మాస ఉత్సవాలు

పే 3






## సర్వేయర్లు రాణించాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :**

జనగామ మండలం యశ్వంతపురంలోని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరాన్ని డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఏడి సర్వే అండ్ ల్యాండ్ కార్డ్స్ మన్యంకొండతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేయర్లు రాణించాలంటే పూర్తిస్థాయిలో శిక్షణ వినియోగించు కుంటేనే సాధ్యమవుతుందన్నారు. సర్వేయర్ల కొరత ఉందని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకున్న వారు తప్పనిసరిగా రాణిస్తారని కలెక్టర్ తెలియజేశారు. ప్రభుత్వంలోనే రెవెన్యూ శాఖలో ఎల్ఆర్ఎస్ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ జియోగ్రఫీ సర్వీసెస్ జిఎస్ మ్యాపింగ్ వాటిలలో సర్వేయర్ల ఆవశ్యకత ఉన్నందున భవిష్యత్తు ఉజ్వలంగా కొనసాగుతుందన్నారు. ప్రైవేట్ పరంగా కూడా సర్వేయర్లకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. థియరీ అనంతరం కళాశాల పక్కనే ఉన్న ఖాళీ



స్థలంలో సర్వేయర్స్ కు ప్రాక్టికల్స్ నిర్వహించడంతో కలెక్టర్ స్వయంగా ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న ప్రదేశాన్ని సందర్శించి సర్వే ను ప్రత్యక్షంగా పరిశీలించారు.





### అమ్మ ఆదర్శ పాఠశాల

# పనులను పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

జనగామ, మన చౌరాస్తా : జనగామ పట్టణంలోని కోర్టు వద్ద ఉన్న బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్‌ను జిల్లా విద్యాశాఖ, మండల విద్యాశాఖ రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం లింగాలగణపురం మండలం నేలపోగుల గ్రామపంచాయతీలోని ప్రీ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి స్కూల్ కు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అదే స్కూల్ ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నందున విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, మండల విద్యాశాఖ అధికారి, రోడ్లు భవనాల శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్టర్లు ఉన్నారు.





# ఇందిరమ్మ ఇండ్లకు నంబర్లు వేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు
- కలెక్టర్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న దీక్ష

జనగామ, మన చౌరాస్తా : జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ రోజు దీక్షలు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు దీక్షలు ప్రారంభించి మాట్లాడుతూ 2012- 13లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ పట్టణంలోని నిరుపేదలకు 1,14 4 ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు ఇచ్చిందిన్నారు. పేదలు అనేక ఇబ్బందులు పడి అక్కడ ఇంటి నిర్మాణం చేసుకున్నారని, కానీ ఇంటి నెంబరు వేయకపోవడంతో కనీస సౌకర్యాలు అయిన మంచినీళ్లు విద్యుత్తు రోడ్లు వేయకపోవడంతో అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కనీస సౌకర్యాలు కల్పించి పేదల ను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, సిలివేరి ఉపేందర్,



కొణిదల అంజమ్మ, ఎండి ఫాతిమా, జోగు భాగ్య, కంది స్వరూప, యశోద, పద్మ, రేణుక, స్వరూప, కళ, హాసిని, సత్తమ్మ, ఉపేంద్ర, ఎండి, అశీనా, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

# మంద పవన్ తన పద్ధతి మార్చుకోవాలి

**సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి అరుణ్**

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన పోనుగోటి శ్రీనివాసరెడ్డి సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు కాదని, అతడి గురించి కనీస అవగాహన లేకుండా తప్పుడు ప్రకటనలు చేస్తూ సీపీఐ పార్టీలో చేర్చుకున్నట్లుగా చెప్పడం సరైన పద్ధతి కాదని సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం సీపీఎం చేర్యాల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో మతోన్మాద శక్తులు బూర్జువాశక్తులు బలపడుతున్నటు వంటి తరుణంలో వామపక్ష ఐక్యతకు కృషి చేయాల్సిన సందర్భంలో వామపక్ష ఐక్యతకి విఘాతం కలిగించే విధంగా మంద పవన్ వ్యవహరించడం సరైనది కాదన్నారు. చేర్యాల ప్రాంతలో గ్రామ గ్రామాన బలంగా ఉన్న సీపీఎంను బలహీనపరిచి ఆస్థానంలో బలపడాలని సీపీఐ నాయకులు కలలు కంటున్నారని అరుణ్ ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలు వామపక్షాల శక్తిని బలహీనపరిచే విధంగానే ఉంటుంది తప్ప బలపడే పరిస్థితి ఉండదని ఇలాంటి విధానాలు మానుకొని వామపక్ష ఐక్యతకు కృషి చేయాలని అన్నారు. గత కొంత కాలంగా సీపీఎం పార్టీ కార్యక్రమాలకు సమావేశాలకు దూరంగా ఉంటున్న పొనుగోటి శ్రీనివాసరెడ్డికి సీపీఎం పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కింది స్థాయి నాయకులు తప్పులు చేస్తే సరిచేయాల్సింది పోయి జిల్లా కార్యదర్శి మంద పవన్ తానే తప్పుడు దోరణులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. ఇప్పటి కైన సీపీఐ నాయకులు తప్పుడు ప్రకటనలు మానుకొని వామపక్ష ఐక్యతకు బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పాలోజు శ్రీహరి, మూస్త్యాల ప్రభాకర్, కాశెట్టి ఆంజనేయులు, దండ్ల రమేశ్, గందాల బాలు, గర్నేపల్లి చెంద్రం, ఔషర్ల అశోక్ పాల్గొన్నారు.





# ప్రజా ప్రభుత్వంలోనే భూ సమస్యలు పరిష్కారం

**బచ్చనపేట, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ పెండింగ్లో ఉన్న వారి భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. రెవెన్యూ సమస్యలు త్వరగా పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఓఆర్ చట్టం రైతులకు చుట్టం అని రైతుల సమస్యల త్వరగా పరిష్కారం చేయాలని నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులందరూ పాల్గొని వారి సమస్యలు పరిష్కరించుకోవాలని రైతులకు చెప్పారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అల్వాల ఎల్లయ్య, సందెల రాము, జిల్లా బుచ్చయ్య, లక్కర్స్ శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# యోగ పోస్టర్ ఆవిష్కరణ

**నల్లగొండ, మన చౌరాస్తా :** ఈనెల 21న జరగనున్న యోగా దినోత్సవ పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం కలెక్టరేట్లోని ఆమె చాంబర్‌లో ఆవిష్కరించారు. 21న యోగా దినోత్సవం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఎంవిఆర్ స్కూల్లో జరగనున్న యోగ దినోత్సవ ఈ కార్యక్రమంలో యోగా విన్యాసాలు, సామూహిక యోగ కార్యక్రమం, యోగ గురువుల సన్మాన కార్యక్రమం జరగనున్నాయి. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, ఆయుష్ డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ కళ్యాణ్, డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ మహమ్మద్ అక్బర్ అలీ, పీవో కృష్ణకుమారి, డీపీవో విష్ణు, యోగ ఇన్‌స్ట్రక్టర్లు సింగం ప్రవీణ్ కుమార్, బజరంగ్ ప్రసాద్, కోమల తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణకారుల సంక్షేమ బోర్డుకు కృషి

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి, మన చౌరాస్తా : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వర్ణకారుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు, స్వర్ణకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారుల సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం భువనగిరి బైపాస్ రోడ్డులో ఉన్న వివేరా హోటల్లో బుధవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఐలయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు బహుజనుల సంక్షేమానికి పాటుపడిన మారోజు వీరన్న, ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంతాచారి వారసత్వం పునికిపుచ్చుకున్న స్వర్ణకారుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర మంత్రులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ డైరెక్టర్ పూల నాగరాజు, స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి చేవూరు వెంకటస్వామి, కోశాధికారి చంద్రశేఖర్ ఆల్ ఇండియా సీసీ సభ్యులు కీసర శ్రీకాంతచారి, బేతోజు సత్యనారాయణ, నరసింహ చారి, బిక్షమాచారి, రఘు దేవేందర్ చారి,33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.





# పల్లాను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, మన చౌరాస్తా : ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని బుధవారం తెలంగాణ ఐటీ, పరి శ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మదార్



జనగామ, మన చౌరాస్తా : రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ బుధవారం హైదరాబాద్ లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రజక వృత్తి దారులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘానికి నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఏదునూరి మదార్‌ను రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని పైళ్ళ ఆశయ్య ప్రకటించారు. అదేవిధంగా ప్రభుత్వం రజక వృత్తి దారులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.


wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుకగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way




# యోగతో సంపూర్ణ ఆరోగ్యం


నల్లగొండ, మన చౌరాస్తా : శరీరం, మనసు క్రోడీకరించడమే యోగ అని ఆయుష్ డిపార్ట్మెంట్ హోమియో డాక్టర్ తయ్యాబా కౌసర్ అన్నారు. బుధవారం ఎస్‌ఎల్బీసీ లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో యోగా మాస ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమనికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దయానందిన జీవితంలో ప్రతిరోజు ఒక గంట ఆరోగ్యానికి కేటాయించాలని అందుకోసం యోగ ఎంతోగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆహార నియమాలు, శారీరిక వ్యాయామం ద్వారా రోగాల భారీ నుంచి దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ సందర్భంగా యోగ గురుజీలు కె.భజరంగ్ ప్రసాద్, సింగం ప్రవీణ్, వైష్ణవి, కోమల యోగ శిక్షణను ఇచ్చారు కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. వేణుగోపాల్, టీచర్లు కృష్ణ సంజయ్, వరలక్ష్మి జ్యోతి పద్మ,నిశాత్, స్టాఫ్ నర్స్ రాము తదితరులు పాల్గొన్నారు.





# చిరును డ్రిల్ మాస్టర్ చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ సినిమా రూపొందుతున్నది. సంక్రాంతికి వస్తున్నాం మూవీ తర్వాత అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి,సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి, కేథరీన్ మరియు నయనతార కాంబినేషన్‌లో ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరు స్కూల్ లో పిల్లలకు ఆటలు నేర్పించే డ్రిల్ మాస్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాలయ్యను కేర్ టేకర్ గా వెంకీ ని కాప్ రోల్ లో చూపించి మెప్పించిన ఈ యంగ్ డైరెక్టర్ ఇప్పుడు చిరును డ్రిల్ మాస్టర్ గా చూపిస్తున్నారు. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. అందుకు అనుగుణంగానే షూట్ ను చక చక ఫినిష్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు ? అనిల్ కాంబో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.




# ది రాజాసాబ్.. ఓ ఎమోషనల్ స్టోరీ

## చిత్రకథపై దర్శకుడు మారుతి

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఫిల్మ్‌గా సిద్ధమవుతోంది. ఈ సినిమా కథను ఉద్దేశించి దర్శకుడు మారుతి జాతీయ మీడియాతో మాట్లాడారు. ఇదొక ఎమోషనల్ స్టోరీ అని చెప్పారు. ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారన్నారు. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ స్క్రీన్స్‌పై ఇప్పటివరకూ రాలేదన్నారు. 'ఇదొక ఎమోషనల్ ఫిల్మ్. ఎన్నో భావోద్వేగాలు ఇందులో ఉంటాయి. తాతయ్య, నానమ్మ, మనవడి కథను ఇందులో చూపించనున్నాం. స్క్రీన్‌పై చూసిన తర్వాత ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారు' అని మారుతి తెలిపారు. 'హవేలి రాజ్‌మహల్' సెట్, వీఎఫ్ఎక్స్ వర్క్‌ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 'ప్రభాస్ చిత్రాలకు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, కథకు అనుగుణంగా భారీ సెట్స్ ఏర్పాటుచేశాం. వీఎఫ్ఎక్స్ విషయానికి వస్తే.. ప్రభాస్ సినిమాపై ప్రేక్షకుల్లో ఒక అంచనా ఉంటుంది. దానికి తగ్గట్టుగా వీఎఫ్ఎక్స్ వర్క్స్‌పై దృష్టిపెట్టాను. అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. నిర్మాణ సంస్థ కూడా బడ్జెట్ విషయంలో ఎక్కడా వెనుకాడలేదు. ప్రేక్షకులను మేము మోసం చేయాలనుకోవడం లేదు. వాస్తవికతకు వీఎఫ్ఎక్స్‌ను జోడిరచాలనేదే మా ఉద్దేశం. పూర్తిస్థాయిలో ఒక అబద్ధపు ప్రపంచాన్ని సృష్టించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు' అని ఆయన చెప్పారు. సినిమా కోసం ప్రభాస్ ఎంతో శ్రమించారన్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించేందుకు ఆయన అన్నివిధాలుగా కష్టపడుతుంటారని వివరించారు.డిసెంబర్ 5న పాన్‌ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలు. సంజయ్‌దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ విడుదలైంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 3 గంటల నిడివితో ఇది విడుదల కానుందని టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో మారుతి తెలిపారు. 'రాజాసాబ్' కోసం నిర్మించిన హవేలి రాజ్‌మహల్ సెట్‌ను టీమ్ ఇప్పటికే మీడియాకు చూపించింది. దాదాపు రూ.7 కోట్లకు పైగా ఖర్చుతో ప్రొడక్షన్ డిజైనర్ రాజీవన్ నిర్మించిన ఆ సెట్ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.